# ప్రదీప్ కుటుంబానికి కిషన్‌రెడ్డి పరామర్శ



**హైదరాబాద్:** అంబర్ పేట్ లో వీధి కుక్కల దాడిలో చిన్నారి ప్రదీప్ మృతి చెందడానికి ప్రభుత్వం, జీహెచ్ఎంసీ నిర్లక్ష్యమే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రదీప్ కుటుంబాన్ని పరామర్శించిన కిషన్ రెడ్డి వారికి తన సాలరీ నుంచి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అదే విధంగా మృతి చెందిన బాలుడి అక్క చదువుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పసిబాలుడు కుక్క కాటుతో చనిపోవడం అందరినీ బాధ కలిగించిందన్నారు. కుక్కల బెడద ఉందని ఎవరైనా ఫిర్యాదు చేస్తే వాటిని పట్టుకుని.. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి మళ్లీ వదిలేస్తున్నారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ కమిటీల పేరుతో తూతూ మంత్రంగా కాలయాపన చేయడం కాదన్నారు. ప్రజల ప్రాణాలు కాపడటమే తమ లక్ష్యమన్న కిషన్ రెడ్డి.. ఇందులో రాజకీయాలు చేయాలనుకోవడం లేదన్నారు. అలాగే బీజేపీ కార్పొరేటర్లు చిన్నారి ప్రదీప్ కుటుంబానికి మరో లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# బల్దియా నిర్లక్ష్యంతోనే దుర్ఘటన

విద్యానగర్, అంబర్‌పేట: జీహెచ్ఎంసీ యంత్రాంగం నిర్లక్ష్యం వల్లే ఇటీవల గోల్నాక డివిజన్‌లో వీధికుక్కల దాడిలో బాలుడు ప్రదీప్ మృతి చెందాడని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ప్రదీప్ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని పెంచడంతో పాటు కుటుంబంలో ఒకరికి సర్కారు కొలువు ఇచ్చే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ ఎరుకలబస్తీలో నివసిస్తున్న బాధిత కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. తన వేతనంనుంచి రూ.లక్ష చెక్కుగా అందజేసి, బాలుడి అక్క చదువు ఖర్చును భరిస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీధి కుక్కలను కట్టడి చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన సరికాదన్నారు. కార్పొరేటర్ పద్మ, భాజపా నేతలు వెంకట్‌రెడ్డి, జగన్, అజయ్‌కుమార్, కృష్ణాగౌడ్, శ్యామ్‌రాజు, రాంరెడ్డి పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ పద్మ

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ప్రదీప్ మృతి



**కుక్కలదాడిలో మరణించిన బాలుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి**

**అంబర్‌పేట, మార్చి 6 (ప్రభ న్యూస్) :** ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ప్రదీప్ మృతి చెందాడని రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని గోల్నాకలో ఇటీవల కుక్కల దాడిలో మరణించిన ప్రదీప్ కుటుంబ సభ్యులను సోమవారం ఎరుకలబస్తీలో అద్దెకు ఉంటున్న బాలుని తండ్రి పుత్యాం గంగాధర్‌ను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖామంత్రి జి. కిషన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... వీధికుక్కల దాడిలో నగరప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీధికుక్కల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందించారు. రాష్ట్రప్రభుత్వం బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందించడంతో పాటు గురుకుల పాఠశాలలో బాలుని తండ్రి గంగాధర్‌కు ఉద్యోగం ఇప్పించాలన్నారు. ఇల్లులేని నిరుపేద కుటుంబం, డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి మాట్లాడుతూ... కార్పొరేటర్‌గా తన నెల జీతంతోపాటు భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ల ద్వారా ఒకలక్షరూపాయలు, జీహెచ్ఎంసీ ద్వారా రూ. 8లక్షలను బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటరెడ్డి, కృష్ణగౌడ్, అజయ్‌కుమార్, చుక్కా జగన్, శ్యామ్‌రాజ్, గంగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంతోనే బాలుడి మృతి



అంబర్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంతోనే వీధికుక్కల దాడిలో నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మండిపడ్డారు. వీధి కుక్కల నివారణకు తాను అనేక సూచనలు చేశానని, వాటి సమస్య తీవ్రతను జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోలేదని తెలిపారు. వీధికుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు ప్రదీప్ తల్లిదండ్రులు గంగాధర్, రాజేశ్వరీని సోమవారం బాగ్అంబర్‌పేటలో స్థానిక కార్పొరేటర్ బి.పద్మవెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బాలుడి కుటుంబానికి మంత్రి వ్యక్తిగతంగా రూ.లక్ష అందించారు. అంతేగాకుండా బాలుడి అక్క చదువు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. దేశంలో సంబంధం లేని ఘటనలపై స్పందించే తెలంగాణ ప్రభుత్వం బాలుడి కుటుంబాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆయన అన్నారు. కార్పొరేటర్ పద్మవెంకట్‌రెడ్డి స్పందిస్తూ బీజేపీ కార్పొరేటర్ల సహకారంతో మరో రూ.లక్షను బాలుడి కుటుంబానికి అందజేస్తామని ఆమె ప్రకటించారు. బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ బి.వెంకట్‌రెడ్డి, నాయకులు చుక్క జగన్, కృష్ణగౌడ్, అజయ్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ప్రదీప్ మృతి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### బాధిత కుటుంబానికి పరామర్శ, ఆర్థికసాయం

**దిశ, డైనమిక్ బ్యూరో:** ప్రభుత్వం, జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం కారణంగానే అంబర్‌పేట్‌లో వీధి కుక్కల దాడిలో చిన్నారి ప్రదీప్ మృతి చెందాడని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ప్రదీప్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ప్రదీప్ అక్క చదువుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రదీప్ కుటుంబానికి ఆర్థిక సాయం పెంచాలని డిమాండ్ చేశారు. నగర బస్తీల్లో పేద పిల్లలు ఎక్కువగా రోడ్లపైనే ఆడుకుంటుంటారని, అందువల్ల కుక్కలు ఎక్కువగా బస్తీల్లోనే మకాం వేసి దాడులు చేస్తున్నాయన్నారు. వీధి కుక్కల సమస్యను వెంటనే పరిష్కరించి హైదరాబాద్ ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. వీధి కుక్కల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఎంత బడ్జెట్ కేటా స్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు.



ప్రదీప్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కిషన్ రె

# అధికారుల నిర్లక్ష్యం.. ప్రభుత్వ ఉదాసీనత వల్లే ప్రదీప్ మృతి

**NOTICE**

Notice is hereby given that 1200 shares of Coromandel International Ltd having Folio No. 122701, security No. 039, distinctive Nos. 353319 to 354518 registered in the name of Bhoop Singh have been lost and the owner has applied for duplicate certificates. Any claimant of the said shares should lodge such a claim with the company registered office at 'Coromandel House' 1-2-10, Sardar Patel Road, Secunderabad – 500 003 within 15 days of this publication.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**

O.A. No. 528 of 2022

BETWEEN :
HDFC Bank Ltd. ... Applicant
AND
Mr. Banda Ramulu ... Defendant/s

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
[illegible]

- బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** [illegible]



[illegible] ప్రదీప్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి